విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా



మౌలిక సమస్యల పరిష్కారం కోసం దశలవారి పోరాటం

- మున్సిపాలిటీ ప్రక్షాళన సరే అవినీతిపై విచారణ చేయరా?
- ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు

విశాలాంధ్ర - కావలి : పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు కరెంటు తదితర ప్రజల మౌలిక సమస్యలపై ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక దశల వారి పోరాటానికి కార్యచరణను రూపొందించిందని వేదిక కన్వీనర్ కరవది భాస్కర్ తెలిపారు. శనివారం పట్టణంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశుద్ధ్యం పడక వేసిందని ఫలితంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు అన్నారు. మురుగు కాలువల శుభ్రత విషయంలో మున్సిపాలిటీ తీవ్ర నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. బ్లీచింగ్ బదులు తెల్ల సున్నం కొట్టి సరిపెడుతున్నారని అన్నారు. దోమల నియంత్రణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత నాలుగేళ్లలో దోమల నివారణకు చేయాల్సిన ఫాగింగ్ చేయలేదని అన్నారు. నేడు తూతూ మంత్రంగా అందులో కూడా కెమికల్ లేకుండా కేవలం పొగ మాత్రమే కొడుతూ పట్టణ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. పట్టణ ప్రజల పారిశుద్ధ్య అవసరాలు తీర్చే విధంగా సిబ్బంది లేరని అన్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాలైన ముసునూరు, ముసునూరు ఇందిరమ్మ కాలనీ, గిరిజన కాలనీలలో తాగునీరు అందడం లేదని అన్నారు. నీటి సరఫరా చేయకుండానే ట్యాంకర్లతో దొంగ బిల్లులు చేసుకుంటున్నారని అన్నారు. పట్టణంలో పందులు, కుక్కలు స్వైర్య విహారం చేస్తున్నాయని ప్రజలపై దాడి చేస్తున్నా మున్సిపాలిటీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం దారుణం అని అన్నారు. పందుల పెంపకందారుల నుండి డబ్బులు తీసుకొని పట్టణంలో సంచరించడానికి అనుమతులు ఇస్తున్నారని అన్నారు. ప్రధాన వీధుల్లో కుక్కలు మనుషులపై దాడులు చేస్తున్న పట్టీపట్టనట్లు మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని అన్నారు. పేదలు, దళితులు నివసించే కాలనీల చుట్టూ రియల్ టర్లు భారీ ప్రహరీల నిర్మిస్తూ ఉన్నప్పటికీ కనీసమైన చర్యలు లేవని అన్నారు. దళితుల కాలనీలో చుట్టూ భారీ ప్రహరీల నిర్మించడం అంటే అంటరానితనాన్ని కొనసాగించడమేనని అన్నారు. పేదలు నివసించే ఇందిరమ్మ కాలనీ చుట్టూ భారీ ప్రహరీ నిర్మించడం, వారికి నడిచే దారి లేకుండా

చేయడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. తక్షణమే ఆ ప్రహరీలను తొలగించకపోతే తామే కూల్చుతామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ను సెలవుపై పంపించి అవినీతిని కప్పిపుచ్చాలని అధికార పార్టీ అనుకుంటుందని అన్నారు. మున్సిపాలిటీ ప్రక్షాళన చేస్తానంటున్న ఆర్డీవో దానిని పక్కన పెట్టి ముందు మున్సిపల్ కమిషనర్ అవినీతి పై విచారణ చేయాలని అన్నారు. మున్సిపాలిటీ అవినీతిపై తాము విజిలెన్స్ కు ఫిర్యాదు చేయనున్నట్లు అన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చింతాల వెంకట్రావు, టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, దేవకుమార్, సిపిఎం నాయకులు పసుపు లేటి పెంచలయ్య, జనసేన నాయకులు పబ్బా సాయి విటల్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్ శ్యామల, ప్రజా కాంగ్రెస్ గోసల రవికాంత్, రిపబ్లిక్ పార్టీ పసుపులేటి మహేష్ పాల్గొన్నారు.

వైసిపి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మేరీగా మురళీధర్

విశాలాంధ్ర-రాపూరు:నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల వైసీపీ

ఎమ్మెల్సీ అభ్యర్థిగా మేరీగా మొరళీధర్ ని నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ బాలినేనీ శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ సం దర్భంగా రాపూరు పట్టణ బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్సిపి జేసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి ఆధ్వర్యం లో రాపూరు మండల నాయకులు మండల ఏఎంసి వైస్ చైర్మన్ గంగిశెట్టి వెంకటేశ్వర్లు కలపాటి మధుసూద న్ రెడ్డి,గుండు రాఘువయ్య, పుట్టం రెడ్డి కృష్ణారెడ్డి డాక్టర్ ఖాదర్ బాషా ముళ్ళ పాటి చిన్న సుబ్బయ్య కేతు సుబ్బారెడ్డి, మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య రేవూరివరబాబు దాసరివెంకట రమణ య్య, భూపతి జయరామయ్య,బత్తిన సంజీ వరెడ్డి, ఎల్లయ్య తదితర వైసీపీ నాయకులు మేరుమేట్లు గోలిపే బాణా సంచారాలతో,స్వీట్లు ఒకరికి ఒకరు తినిపించి సంబరాలు చేసుకున్నారు.

ప్రజలకు సేవ చేయడమే ఎమ్మెల్యే ఆశయం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ప్రజలకు సేవచేయాలన్నదే కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆశయమని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అన్నారు. శనివారం మండలం లోని చుండి గ్రామంలో వీధి దీపాలు మరమ్మ తులకు గురి కావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ ఇరుపని సతీష్ విద్యుత్ అధికారుల సాయంతో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలకు సేవచేయాలన్నదే ఎమ్మెల్యే ఆశయమని అన్నారు. గ్రామపంచాయతీ లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రజలకు సకాలంలో త్రాగునీరు ఇస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామ పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బందిని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ సతీష్ ని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలకు భంగం కలిగించవద్దు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించవద్దని స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం మండలం లోని మాలకొండ లక్ష్మి నరసింహ స్వామిని ఆయన దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున క్యూలైన్ లో ఉన్న భక్తులు ఇబ్బందులు పడకూడన్న ఉద్దేశ్యంతో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. క్యూలైన్ లో ఉన్న భక్తులకు ఎమ్మెల్యే చేతులమీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం లడ్డు కౌంటర్, కేసకండనశాల, యోగశాల, అన్నప్రసాద కార్యక్రమాన్ని పరిశీలించారు. అన్న ప్రసాద పంపిణీ లో పాల్గొన్న సేవకుల పని తీరును మెరుగుప రుచు కోవాలన్నారు. ఆయన మాట్లాడుతూ దేవస్థానం కు వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా భక్తులను స్వామి అని పిలవాలని అన్నారు. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కెబి శ్రీనివాస రావు, ఎస్సై బి.సుదర్శన్ యాదవ్, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, వెంకటేశ్వ ర్లు, నారాయణ, పోలీస్ సిబ్బంది శ్రీనివాసరాజు, సోమూ నాయు డు, కిషోర్, తాత బాలాజీ, నాయకులు అనుమోలు వెంకటే శ్వర్లు, వీరాస్వామి, అయ్యవారిపల్లి సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు, వరికూటి కృష్ణారెడ్డి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పలు శివాలయాల్లో పూజలు నిర్వహించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: మహా శివరాత్రి పర్వదినం సంద

ర్భంగా పట్టణంలోని కొత్త శివాలయంలో ఆల య ధర్మకర్త సుబ్రహ్మ ణ్యం ఆహ్వానం మేరకు కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలే పాటి సుబ్బానాయుడు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగురి చంద్రశేఖర్, కావలి పట్టణ 31వ వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్, పార్టీ నాయకులు నేలపాటి మాల్యాద్రి పాల్గొన్నారు. దగదర్తి మండలం, దగదర్తి శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కిషోర్ స్వామి ఆహ్వానం మేరకు సుబ్బా నాయుడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల రాధయ్య, మువ్వ సుధాకర్, చల్ల అశోక్, కాకి రాధయ్య, పైడి సుబ్బారావు, తురిమెర్ల హరి తదితరులు పాల్గొన్నారు. కావలి పట్టణ మద్దూరుపాడు, అడవి రాజుపాలెం నందు వెలసి ఉన్న బ్రహ్మంగారి ఆలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తల ప్రత్యేక ఆహ్వానం మేరకు సుబ్బా నాయుడు ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధికి అవసరమైన విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, 1వ వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి కొమరా వెంకటేశ్వర్లు, పిలిమిట్ల సుబ్రహ్మణ్యం, కొండా శ్రీనాథ్, కొండలరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : విశ్రాంత ఉప తహశీల్దార్, హ్యాపీ సేవా సంస్థ గౌరవ సలహాదారులు మొగల్ సిరాజ్ బేగ్ శనివారం నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తన తల్లి మొగల్ ఖతీజాబీ 4వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో ఈ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ మా తల్లి జ్ఞాపకార్థం పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరు జన్మనిచ్చిన తల్లిని మరువ కూడదన్నారు. తల్లి తండ్రులను ప్రేమగా చూసుకోవాలన్నారు. తనవంతుగా పేదలకు సహాయం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీభాష, రిటైర్డ్ ప్రధా నోపాధ్యాయులు జకావుల్లా, సిరాజ్ బేగ్ సతిమణి సల్మా మొగల్, హాఫీజ్ అలీ పాల్గొన్నారు.

అపస్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కావలి : మార్చి 5, 6 తేదీ లలో నెల్లూరు లో జరుగునున్న అపస్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని అపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలాజీ పిలుపునిచ్చారు. మహాసభల నిర్వహణ నిమిత్తం శనివారం జిల్లా అధ్యక్షులు కే. కే.రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, సహా అధ్యక్షులు రాజేశ్వర్ తో ఆయన అపస్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్బంగా అపస్ రాష్ట్ర మహాసభల గోడ పత్రి కలు, కరపత్రాలు, పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్తలను కలిశారు. అదేవిదంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో అపస్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టుబోయిన బ్రహ్మానందంకు ప్రధమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధయ్య, ప్రతాప్, వెంకటరెడ్డి, రాఘవర్ధన్, పేరయ్య, శ్రీనివాసులు, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రానున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న జి. వీర భద్రాచారిని గెలిపించుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ పిలుపునిచ్చారు.

భక్తులకు వైద్య శిబిరం వైద్య సేవలు

విశాలాంధ్ర -లింగసముద్రం : శివరాత్రి పండుగ సందర్భంగా లింగ సముద్రం మండలంలోని తిరుమల శెట్టి కోటయ్య దేవాలయం మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయ ప్రాంతాలలో ఆయా దేవాలయాల్లోని స్వామివారిలను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి సందర్శనార్థం భక్తులు విరివిగా రావడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన భక్తులకు వెంటనే అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరంఏర్పాటుచేశారు. ఈ ఈశిబిరం ద్వారా 427 మందికి వివిధ వ్యాధులకు సంబంధించి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేయడం వల్ల భక్తులు వైద్యులు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, శ్రీనివాసులు సి హెచ్ ఓ పవన్ ఫార్మాసిటీ సూపర్వైజర్లు, ఎం.ఎల్. హెచ్పీలు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గట్టి పోలీస్ బందోబస్తు

విశాలాంధ్ర -లింగసముద్రం : మహా శివరాత్రి పండుగ సందర్భంగా మండల పరిధిలోని మొగిలిచర్ల గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దేవాలయం మండల కేంద్రంలోని తిరుమల శెట్టి కోటయ్య స్వామి దేవాలయాలకు వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనార్థం పోటెత్తారు. ఈ క్రమంలో ఉదయం నుండే రెండు దేవాలయాలకు వేలాదిమంది భక్తులు స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు కొలువు తీరారు. ఈ క్రమంలో మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దేవస్థానం వ్యవస్థాపక నిర్వాహకులు పావని నాగేంద్రప్రసాద్ నిరం తర పర్యవేక్షణతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు దేవాలయాలకు వచ్చే భక్తులకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసి అభినందనలు అందు కున్నారు. తిరుమల శెట్టి కోటయ్య స్వామి దేవాలయ నిర్వా హకులు కుటుంబ సభ్యులు నిరంతర పర్యవేక్షణతో భక్తులకు వాస్తు ఏర్పాటు చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాస రావు ఆదేశానుసారం గుడ్లూరు కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి సుబ్బారావు, వెంకట్రావు పర్యవేక్షణలో ఎస్ఐలు ఎడ్వర్డ్ నాంచారయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, సుదర్శన్ యాదవులు 120 మంది పోలీసులు నిరంతర పర్యవేక్షణతో గట్టి బందోబస్తు నిర్వహించారు. మరోవైపు కందుకూరు డిపో నుండి 25 బస్సు సర్వీ సులు, కావలి ఆర్టీసీ డిపో 25 బస్సు సర్వీసులు యాజ మాన్యా లు ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపాయి.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం లోని పోలినేనిపాలెం లో సిఐటియు, ఏ.పీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పిడిఎఫ్ తరఫున ఇంటింటికి కరపత్రాలను పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పిడిఎఫ్ తరఫున పట్టబద్దుల ఎమ్మెల్సీగా అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొక్కి రెడ్డి బాబు రెడ్డి కి కూడా ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్ మాట్లాడుతూ పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలిస్తే సామాన్య ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం జరుగుతున్న ఉద్యమాలు, పోరా టాలకు అండదండగా ఉంటుందని పేర్కొన్నారు. టీచర్లు ఉద్యోగులు పట్టభద్రులు మీ మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేసి బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య సిఐటియు నాయకులు నేలకూరి వెంకటేశ్వర్లు, కేవీపీస్ నాయకులు జీ. మోషే పాల్గొన్నారు.

క్రీడా పోటీలో యర్రబెల్లి విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర -కొండాపురం: మం డలం యర్రబెల్లి ఉన్నత పాఠశాలకు

పథకాలు ఉదయగిరి జోన్ స్థాయి లో జరిగిన క్రీడా పోటీలలో యర్రబెల్లి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పతకాలు సాధిం చారు. సీనియర్ బాయ్స్ విభాగంలో వాలీబాల్ ,కోకో విన్నర్స్ గా నిలవడం జరిగినది .జూనియర్ బాలికల విభాగంలో ఖో ఖో విన్నర్స్ , జూనియర్ బాలుర విభాగంలో వాలీబాల్ రన్నర్స్ గా నిలిచారు. .ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ తెలిపిన వివరాల మేరకు మొత్తం 40 పతకాలు సాధించారనని తెలిపారు. ఇందుకు కృషి చేసిన పిఎటి సురేష్ ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లు అభినందించారు.

మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆదాయం రూ.9,16,495

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకోనుటకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకొన్నారు. శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంనకు రూ.9,16,495 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

భక్తులకు లడ్డుప్రసాదం పంచి పెట్టిన కార్పొరేటర్ కర్తం

విశాలాంధ్ర- నెల్లూరు: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉస్మాన్ సాహెబ్ పేటలోని శ్రీఅన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో, జగదీష్ నగర్ లోని శివాలయంలో,భక్తులకు శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన లడ్డూ ప్రసాదాన్ని 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి పంచి పెట్టారు. ఆలయానికి వెళ్లి మహాశివుడిని , అమ్మవారిని దర్శించుకొన్న అనంతరం శ్రీ కాళహస్తి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన లడ్డుప్రసాదాన్ని భక్తులకు పంచి పెట్టారు. ఆ మహాశివుడు తన డివిజన్లోని ప్రజలందరికీ ఆయురారోగ్యాలను శుభ ఆశీస్సులను అందజేయాలని భగవంతుని ప్రత్యేకంగా ప్రార్ధనలు చేయడం జరిగిందని కర్తం ప్రతాప్ రెడ్డి తెలిపారు. 14వ డివిజన్ లో ఏ సమస్య ఉన్న మాజీ మంత్రి నెల్లూరు నగర శాసనసభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ సహకారంతో పరిష్కరిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర- నెల్లూరు: సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ అన్నారు.శనివారం మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని సీతారా మపురం మండలంలోని పోలంగారిపల్లి కాశినాయన ఆశ్రమం ఆవరణలో కాకర్ల చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో పుణ్యకార్యమన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావంతో ఉండాలని, తద్వారా మానవత విలువలు పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

లేగుంట పాడులో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు

విశాలాంధ్ర - నెల్లూరు: గునపాటి తులసి రామ్ రెడ్డి మెమోరీయెల్ ఆధ్వర్యంలో లేగుంట పాడు గ్రామంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు పోటీలు శనివారం జరిగింది, ఈసందర్బంగా మహా శివ రాత్రి ని పునస్కరించుకొని అధికసంఖ్యలో సుదూర ప్రాంతం నుడి పందేలను తిలకించారు. సిపిఐ నేత, గునపాటి ప్రసాద్ రెడ్డి, ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎఎంసి చైర్మెన్ పచ్చిపాల రాధా కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. మొదటి విజేతలు గా, గంగ పట్నం పల్లి పాలెం జట్టు నిలిచింది. 20వేల 116 రూపాయలు బహుమతిగా దాత గున పాటి మిత్రా రెడ్డి అందించారు. రెండో బహుమతిని బాపట్ల జిల్లా వాసులు సాధించారు. బట్టే పాటి వేణు రెడ్డి జ్ఞాప కార్థంగా,15,116, రూపాయలు ను కుటుంబ సభ్యులు అంద చేశారు. మూడో స్థానం లో కోవూరు మండలం, పాటూరు పల్లి పాలెం జట్టు కై వసం చేసుకొంది, దాత,స్వర్గీయ, నందాల రామ్ బ్రహ్మ,12,116రూపాయలు ను సభ్యులు అందించారు, నాల్గవ విజేత గా, గాంధీ జనసంగమ్, గుమ్మళ్ళ దిబ్బ జట్టు గెలుచుకొంది, దాత దుపూరు వెంకటేశ్వర్లు,9వేల 116, రూపాయలు అందించారు,5వ విజేతలు గా విడవలూరు మండలం, గోల్కొండ యి తోపు సాధించింది, దాత,నంబూరి జయరాజ్, నగదును ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లో గునపాటి భూపేష్ రెడ్డి, గున పాటి మిత్ర,గునపాటి దయాకర్ రెడ్డి,సమక్షంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతం గా జూనియర్ ఎడ్ల బండ్ల పందాలు జరిగింది. సహకరించిన అందరికి ప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు.

శివరాత్రి సందర్భంగా విశేష పూజలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగో లు మండలంలో శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని శని వారం అన్ని శైవక్షేత్రాలు హరనా మస్మరణల తోమారు మోగాయి. మండలంలో జువ్వలదిన్నెలోని శ్రీబాలాముఖి సాంబ సదా శివస్వామి దేవస్థానంలో రావణ సేవ, శనివారం అర్ధరాత్రి శ్రీశైలంలో మాదిరిగా మహా లింగో ద్భవరుద్రాభిషేకం నిర్వహించారు. సోమేశ్వర పురంలోని శ్రీ కామాక్షి తాయి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానం లోవిశేష పూజలు రాత్రికళ్యాణం నిర్వ హించారు. నాగులవరంలో ఇటీవల నిర్మించిన శ్రీగంగా సమేత రామ లింగేశ్వరస్వామి ఆలయంలో కాంద్ర సతీష్నాయుడు, దాతల సహకారంతో శనివారం విశేషపూజలు, అభిషేకాలు, హెూమాలు, అన్నదానం, కళ్యాణ మహోత్సవం నిర్వహిం చడంతో పాటు ఆదివారం స్వామి వారిక తెప్పోత్సవం నిర్వహించనున్నారు. మండలంలోని రామస్వామిపాలెం కుమ్మర వీధి మంగమూరు బోగోలులోని బ్రహ్మంగారి మఠం దేవాలయాలలో గణపతి పూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పూలాలంకరణ, కళ్యాణాలు, నిర్వ హిం చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.

కిటకిట లాడిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర -కందుకూరు: మహాశివరాత్రి పండుగ సందర్భంగా పట్టణంలోని స్కందపురి సోమేశ్వర ఆలయం, పడమటి బలిజ పాలెం లోని ఏకాంబరేశ్వర దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచి భక్తులు శైవ క్షేత్రాలను సందర్శించి శివ లింగాల కు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. సంద్యపూరి సోమేశ్వరాలయంలో రుద్రాభిషేకాలు, అయ్యప్ప స్వామి దేవాలయంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పడమటి బలిజ పాలెం లోని ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం, సాయంత్రం విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా చర్యలు చేపట్టారు.

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు స్థానికులు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర

ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళి ధర్ను రాపూరు వైసిపి మండల నా య కులు రాపూరు మండల వైసిపి మండల జెసిఎస్ ఇం చార్జి దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి ఆధ్వర్యం లో శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి, కలపాటి మధు సూదనరెడ్డి, కేతు సుబ్బారెడ్డి, బొడ్డు మధుసూ దన్ రెడ్డి, బండిసంజీవరెడ్డి, సత్తు నరసింహులు తదితరు లు గూడూ రు లోనిఅయన నివాసం లో మర్యాద పూర్వ కంగా కలిసి శాలువ పూలమా లలు వేసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలి పారు. తదుపరి రాజకీయ పరిణామాలపై మండలంలో పార్టీ గురించి పలు విషయలు చర్చించారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మహాశివ రాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సృష్టి స్థితిలయ కార కుడైన ఆ భోళా శంకరుడి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాం క్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని కోరారు. నియోజక వర్గంలోని అన్ని పుణ్యక్షేత్రాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చే అవకాశం ఉన్నందున అందరూ జాగ్రత్తలు పాటించాలని ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూసి ఓర్వలేని రాష్ట్ర ప్రభుత్వం: అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తూర్పుగోదావరి జిల్లా లో చంద్రబాబు నాయుడు పర్యటనలో ఆయన కాన్వా య్ ముందుకు వెళ్లకుండా పోలీసులు అడుగడుగునా అడ్డగింత ను నిరసిస్తూ వీఆర్సీ సెంటర్ వద్ద నిరసన జిల్లా టిడిపి చేపట్టింది. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చంద్రబాబు ఎక్కడ పర్యటించినా ప్రజలు వేలాదిగా హాజరవుతున్నారని, పెద్దాపురం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేకపోయిన వైసీపీ ప్రభుత్వం అనుమతులు ఉన్నా సరే అనపర్తి నియోజకవర్గంలోకి వెళ్లకుండా చంద్రబాబును అడ్డుకున్నా రన్నారు. చంద్రబాబు నాయుడు దాదాపు 5 కిలోమీటర్లు నడిచి వెళ్లారని అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక సైకో పాలన లో ఉన్నామా? గతంలో చంద్రబాబు జగన్మోహన్ రెడ్డిని అడ్డుకొని ఉంటే, జగన్ మోహన్ రెడ్డి 4 వేల కిలోమీటర్లు నడిచే వారా? అని ప్రశ్నించారు.మరో పక్క లేనిపోని ఆంక్షలను పెట్టి లోకేష్ బాబు పాదయాత్రను అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ప్రచార రథాన్ని ఆపేసి మైకును లాగేసారని జగన్మోహన్ రెడ్డి పాలనను సైకో పాలన అనేది ఊరికే కాదని అన్నారు. తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. కొంతమంది పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారని ఖాకీ దుస్తులకు గౌరవం లేకుండా చేస్తున్నారని, చాలామంది ఖాకి దుస్తులకు గౌరవం ఇచ్చి నిజాయి తీగా ఉండేవారు కూడా ఉన్నారని తెలిపారు. ఇలానే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు కార్య కర్తలు మొత్తం రోడ్డుపైకి వస్తారని ఈ ప్రభుత్వం నడిచే నడిపించే పరిస్థితి ఉండదని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో నగర, రూరల్ నియోజకవర్గాలకు చెంది న పలువురు టిడిపి కార్యకర్తలు , అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని అన్ని శివాలయాలు మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తులతో పోటెత్తాయి శివనామ స్మరణతో మారుమోగాయి. ముఖ్యం గా మన్నేటికోటలోని సుమారు 1400 సంవత్సరాల చరిత్ర కలిగిన అమర లింగేశ్వర స్వామి వారిని చూసేందుకు భక్తులు తండో ప తండాలుగా తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు భక్తులకు స్థానికుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రమైన ఉలవపాడు లో వేంచేసియున్న పార్వతి సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వాకలోని ప్రాచీన శివాలయం కరేడులో గల పాండవులచే ప్రతిష్టించబడిన శ్రీ కాళహస్తీశ్వరాలయం చాకిచెర్ల లోని శివాలయం అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి భక్తులకు శివయ్య దర్శనం కల్పించేలా ఏర్పాటు చేశారు శివరాత్రి మహా పర్వదినాన్ని పురస్క రించుకొని జాగరణ కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్ర మాలతో పాటు భక్తి భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులను జాగరణలో భాగస్వాములు చేశారు. కైకాల యూత్ ఆధ్వర్యంలో ప్రభను ఏర్పాటు చేసి గ్రామోత్సవం నిర్వహించారు వేలాదిగా భక్తులు కోటప్పకొండకు కూడా తరలి వెళ్లారు.

టిడిపి పాదయాత్రలు, రోడ్ షోలు అడ్డుకోవడం దుర్మార్గం

- నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: టిడిపి చేపడుతున్న పాదయాత్రలు, రోడ్ షోలు అడ్డుకోవడం దుర్మార్గమని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటనలో ఆయన కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా పోలీసులు అడుగడుగునా అడ్డగింతను నిరసిస్తూ శనివారం సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతల పర్యటనలకు వస్తున్న ప్రజాస్పందనను చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వణికి పోతున్నారని, అందుకే అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్నారని తెలిపారు. వేలమంది పోలీసులను మోహరించి టిడిపి శ్రేణులను భయభ్రాంతులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సంయమనంతో వ్యవ హరించారని చెప్పారు. చంద్రబాబును ముందుకు కదలనివ్వకుండా పోలీసులు నేలపై కూర్చొని అడ్డుకోవడం దేశ చరిత్రలో ఎక్కడా చూడలేదన్నారు. దీంతో చంద్రబాబు నాయుడు నడుచుకుంటూ ముందుకు సాగారని, ప్రజలు భారీ స్థాయిలో తరలివచ్చి మద్దతు తెలిపారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, పోతుగంటి అలేఖ్య, ఉప్పుటూరి బాలగురుస్వామి, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించే ఆలోచన ప్రభుత్వానికి లేదు: టిడిపి

విశాలాంధ్ర - కావలి : స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని, కేవలం డబ్బులు వేసినంత మాత్రాన ప్రజల జీవితాలు బాగుపడవని టిడిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. పట్టణంలోని 40వ వార్డులో శనివారం సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం 29వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి పరిపాలన పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ వార్డులోని ప్రజలతో మాట్లాడితే అర్థం అవుతుందని మాలేపాటి అన్నారు. ఈ వార్డులో దోమల సమస్య విపరీతంగా ఉందని ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని, మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కేవలం అరకొర సంక్షేమ పథకాలపైనే జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జి గుత్తికొండ కిషోర్ బాబు, 40 వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్ షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శి దారంశెట్టి రవి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి కుందుర్తి కిరణ్ కుమార్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ రహీం, కావలి పట్టణ పార్టీ ముఖ్య నాయకులు కావేటి చిన్నకోటయ్య, పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, నాగేశ్వరరావు, ఘట్టమనేని మనోహర్, జమ్ము శ్రీనివాసులు నలమోతు శ్రీనివాసులు, పార్టీ మహిళా నేతలు అమర జ్యోతి, పసుపులేటి పద్మ, షకీలా, లక్ష్మీదేవి, శారద, ఆనందమ్మ, మెహరున్నీసా, వార్డు నాయకులు నారాయణ శివ, గుర్రం కొండపనాయుడు, కనుమర్లపూడి రామారావు, గొట్టిపాటి రాము, హరీష్ పాల్గొన్నారు.

భక్తులతో శివాలయాలు కిటకిట

విశాలాంధ్ర-రాపూరు:శివరాత్రి సందర్భంగా సైవ క్షేత్రాలన్ని భక్తుల శివ నామస్మ రణతో మారు మోగా యి, రాపూరు పట్టణంలోని శ్రీ పర్వతవర్ధని సమేత శ్రీ రామ నాధేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు కారంచేడు వేంకటేశ్వర్లు, కారంచెడు రామ నాధేశ్వర శర్మ(రాము) శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పెద్దలు బత్తిన పట్టాభి రామిరెడ్డి,బత్తిన రమ ణా రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామ ప్రముఖులు, శివాలయ కమిటీ యువత అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. స్వామివారి తీర్ధప్రసాదాలు భక్తులకు అంద జేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు. సాయంత్ర భజన కార్యక్రం నిర్వహించారు, మండలం లోని ఆకలి వలస గ్రామ సమీపంలో ని అడవిలో వెలసిన శ్రీ బుగ్గేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకా లు, హోమాలు నిర్వహించి భక్తు లకు తీర్థప్రసా దాలు అందజెసా రు. అకలి వలస సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మెట్టుకూరు ధనంజయ రెడ్డి దంపతులు, సంక్రాంతి పల్లి సర్పంచ్ చెన్ను సంపూర్ణమ్మ ప్రత్యేక అభిషేకాలు,పూజలు, హోమాలు పెంచలకోన క్షేత్ర ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి,పండితులు త్రినా ధ్ స్వామి వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. వీరి తో పాటు ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన ఆలయ పాలకవర్గ చెర్మన్ చెన్ను తిరుపాల్ రె డ్డి దంపతులు, కొండ్లపోడి రాఘవ రెడ్డి గ్రామ పెద్దలు,అశేష భక్త జన సందోహం తో అప్రాంగణం కిటకిట లాడింది.

మధ్యాహ్నం అన్నదానం నిర్వ హించా రు. రాపూరు చిట్వేలి రోడ్డు రాపూరు నుండి 7 కిలో మీటర్లలో కోండా కోనల నడు మ అహ్లాద కరమైన వాతావరణంలో జాలు వారు జల పాతం పక్కనే కొండ గృహలో వెలసి యున్న సిద్ధిలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు, కడప, తిరుపతి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం మాజీ ఎంపిపి సిద్దవరం స్థానికులు ఇసళ్ళ సూర్యప్రకాష్ యాదవ్ అన్నదానం నిర్వహించారు. సిద్దవరం గ్రామ సమీపం లో అడవి లో వెలసి యున్న శివాలయంలో స్థానికులు, క య్యూరి మొరళీ మోహన్ రెడ్డి, మూరంరెడ్డి మధుసూ ధన రెడ్డి ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామ ప్రముఖులు, గ్రామ పెద్దలు కలిసి కార్యక్రమాలు నిర్వహించారు. ముస్లిం మహిళలు, పిల్లలందరు భక్తు లతో స్వామిని దర్శించు కొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అప్రమత్తంగా మండలం లోని అన్ని సైవ క్షేత్రాలలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఆదేశాలతో ఎస్ఐ క్రాంతికుమార్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ సిబ్బం ది పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

-శనిత్రయోదశితో ప్రత్యేక నవగ్రహ పూజలు-కన్నుల పండుగగా శివాలయాల అలంకరణలు

-దైవదర్శనం కోసం బారుల తీరిన భక్తులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: మహాశివరాత్రి పండుగ సందర్భంగా శనివారం నెల్లూరు నగరంలోని శైవ క్షేత్రాలన్నీ శివనామస్మరణతో మార్మో గాయి. మహాశివరాత్రి, శని త్రయోదశి, శనీశ్వరస్వామికి ముఖ్య మైన శనివారం ఒకేసారి రావడంతో భక్తులు శైవక్షేత్రాలకు తెల్లవారుజాము నుంచి దైవ దర్శనం కోసం బారులు తీరి పోటెత్తారు. నగర ప్రధాన ఆలయమైన మూలాపేట శ్రీ మూలస్థానేశ్వర దేవస్థానం, గుప్తాపార్క్ పార్కు వద్దనున్న శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం, నవాపేట, తడికల బజారు, చేపల మార్కెట్ సమీపంలోని తదితర శివాలయాలలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, త్రాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఆయా దేవస్థానాల వద్ద తగు చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి భక్తులు క్యూలైన్ల వద్ద బారులు తీరారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోప్తంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాలన్నీ వివిధ రకాల పుష్పాలతో, విద్యుత్ దీపాలంకరణలతో కన్నుల పండువగా అలంకరించారు. తొలుత శివలింగానికి పంచామృతాలతో అర్చకులు అభిషేకాలతో పూజలను ప్రారంభించారు. అనంతరం ఉమామహేశ్వర స్వాములను దర్శించి భక్తులు భక్తులు మ్రొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శనిత్రయోదశి కావడంతో ప్రత్యేకంగా శివాలయాల్లో నవగ్రహ పూజలను, తైలాభిషేకాలను భక్తులు నిర్వహించారు. ఆలయాల్లో పలువురు భక్తులు దీపావళి వెలిగించి వేడుకున్నారు. నగర ప్రధాన శివాలయమైన మూలస్థానేశ్వర దేవుని ఉత్సవమూర్తితో నగర పురవీధుల్లో కన్నుల పండుగగా నగరోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద బజార్, చిన్న బజార్ తదితర కూడళ్ళలో ఈ నగర ఉత్సవం కొనసాగింది.

భూమి కోసం అర్ధనగ్న ప్రదర్శన

అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమిని మండలము లో ని అనుమాసముద్రం కు చెందిన వ్యక్తి ఆక్రమించు కొని ఇబ్బంది పెడుతున్నాడని , అధికారులకి తెలిపినా పట్టించుకోవడం లేదని ఏఎస్ పేట మండలం ఏఎస్పేట గ్రామానికి చెందిన ముప్పూరి శ్రీనివాసులు , దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. అనువారికి ఆమేరకు వారు తహశీల్దారు కార్యలయం వద్ద శుక్రవారం అర్ధనగ్న నిరసన తెలిపారు. మండలం లోని అనుమ సముద్రం గ్రామపంచాయతీలో సర్వేనెంబర్ 977-4 రెండు ఎకరాలు సిజెఎఫ్ఎస్ భూమిని ఏఎస్ పేట కు చెందిన ఎం శ్రీనివాసులు కి ప్రభుత్వం పట్టగా ఇచ్చింది. అయితే సదరు భూమి నీ అనుమసముద్రం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమణకు గురి చేశాడని బాదితులు వాపోయారు. సదరు విషయమై తహశీల్దారుకు తరచూ అర్జీ ఇచ్చినా పట్టించు కోలేదని తెలిపారు. ఈ విషయమై మాకు ఎటువంటి న్యాయం జరగలేదని అందు వల్ల తమ నిరసన తెలియ జేస్తున్నామన్నారు. ఉన్నతాధి కారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

నాగులవరంలో శివరాత్రి నవగ్రహ మండప ఆరాధన

విశాలాంధ్ర-చిట్రగుంట: బోగోలు మండలం నాగలవరంలోని శ్రీగంగాసమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమశిల ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ కండ్లగుంట మధు బాబు నాయుదు సౌజన్య దంపతులు స్వామికి త్రిశూల పూజ నవగ్రహ మండప ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలలో తొలిరోజు ఉభయకర్తలుగా మధుబా బు దంపతులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామిని దర్శించు కునేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివభక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో మహాశివ రాత్రి సందర్భంగా కృష్ణపట్నం గ్రామంలో ని సిద్దేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజేరావు స్వామివారి దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు అర్చకులు సీఈఓ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివుని కరుణకటాక్షాలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అతి పురాతనమైన కృష్ణపట్నంలో వెలిసిన సిద్దేశ్వరాలయం లో మహాశివరాత్రి నాడు స్వామి దర్శన భాగ్యం కలగడం ఆనంద దాయక మన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో కృష్ణపట్నంలో మహాశివరాత్రి పురస్క రించుకొని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మోహిత్ శేకావత్, గంట వేణుగోపాల్, గణేష్ శర్మ, పోర్ట్ ఉన్న తాధికారులు పాల్గొన్నారు.

వైసిపి శిక్షణ కార్యక్రమం వాయిదా

విశాలాంధ్ర- నెల్లూరు: ఏపీ సీఎం ఆదేశాలు మేరకు రాష్ట్రంలో జరుగుతున్న, గృహ సారధుల, కన్వీనర్లు శిక్షణ కార్యక్రమం లో భాగంగా కోవూరు లోఈ నెల 19న తలపెట్టిన ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

పిడూరు పాలెంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

నువ్వురూ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్వామి కల్యాణం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం లోని పిడూరుపాలెం గ్రామంలో శనివారం శివరాత్రి పునస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక కార్యక్ర మాలు జరిగాయి. శివరాత్రి సందర్భంగా దేవాలయాన్ని అందంగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం గణపతి పూజ, మాంగళ్యధారణ కార్యక్రమాలు జరిగాయి. నువ్వురు సురేందర్ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఇక్కడ శివపార్వతుల కళ్యాణం జరగడం విశేషం. నువ్వురు విష్ణు, నీలిమ, పి.సనత్, శిల్ప , పి.చానుక, హర్షిని నెల్లూరు ఉభయ కర్తలుగా శివపార్వతుల కళ్యాణం జరిపించారు. రాపూరు నుంచి వచ్చిన పి హరి స్వామి శివపార్వతుల కళ్యాణా న్ని ఆద్యంతం ఉపమానాలు చెబుతూ పిట్టకథలు చేలోక్తులతో భక్తులను ఆకట్టుకు న్నారు. స్వామివారి పట్ల ఎలా భక్తిగా ఉండాలి? ఎలా నిష్టగా ఉండాలి? అనే అంశాలను హరి స్వామి వివరించడం విశేషం. ఈ సందర్భంగా పిడూరు పాలెం గ్రామానికి చెందిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. స్వామి కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా గ్రామమంతా శివనామస్మరణతో మారుమోగింది.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో శనివారం కిటకిటలాడాయి. భక్తి శ్రద్దలతో నిర్వహించే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని మండలంలోని పలు శైవ క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ కామాక్షి దేవి సమేత మనుమ సిద్దేశ్వర ఆలయంలో, భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ పెద్దపాలెం సుబ్బయ్య ఆలయానికి వచ్చి భక్తుల సౌకర్యం అన్నదానం తో పాటు పాటకచేరి కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్రహ్మదేవ శ్రీ కైలాస నాథేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం తెలిపారు . మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మెట్ట చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వైసీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈపూరులోని విరూపాక్ష స్వామి ఆలయంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ఏర్పాటు చేసిన వంశపారంపర్య చైర్మన్ దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి తెలిపారు. అలాగే నేలటూరు వద్ద ఉన్న నేలటూరు వద్ద ఉన్న భోగేశ్వర ఆలయంలో, ముత్తుకూరు లోని శివాలయంలో స్థానిక వైసీపీ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లను చేసి ప్రసాదాలను కూడా పంపిణీ చేశారు. వల్లూరులోని శివాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తుల సందర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు ఆలయ చైర్మన్ దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డితెలిపారు.

విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: 19 వ డివిజన్ గిలకబావి సంఘం గిరిజన కాలనీ ఏర్పాటు అయ్యి 30 సంవత్సరాలు అయ్యాయి. అప్పట్లో లాగిన కరెంటు స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అంతే కాకుండా అక్కడ కాలనీ అంతా సింగిల్ ఫేస్ కరెంట్ మాత్రమె వచ్చేది. వర్షాకాలం కరెంట్ స్తంభాలు షాకులు కొట్టేవి.కరెంటు లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కార్పొరేషన్ ఎన్నికలు అప్పుడు ఆ కాలని వాసులంతా మధన్ కుమార్ రెడ్డి దృష్టికి కరెంట్ సమస్య తీసుకు రాగానే అప్పటినుండి దాదాపు సంవత్సరం పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో కరెంటు అధికారుల చుట్టూ అనేక సార్లు గిలకబావి సంఘం కరెంటు సమస్యకు శాశ్వత పరిష్కారం ఇవ్వమని అనేక వినతి పత్రాలు ఇచ్చారు. ఎట్టకేలకు స్పందించిన కరెంటు అధికారులు, కాలనీలో ఉండే ప్రతి కరెంటు స్తంభాన్ని తీసివేసి, తీసివేసిన కరెంటు స్తంభం స్థానంలో కొత్త స్తంభాలు నాటి, సింగల్ ఫేస్ కరెంటును త్రీ ఫేస్ కరెంటు గా కూడా మార్చడం జరుగుతుంది. దీనితో గులకబావి సంఘం లో ఉండే ప్రజలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శివాలయంలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహా శివరాత్రి సందర్భంగా గూడూరు మండలం కాటేపల్లిలోని సముద్ర తీరాన ఉన్న కామాక్షి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానను యస్.పి విజయరావు స్వయంగా సందర్శిం చారు. ఆలయ ప్రాంగణంలో బారికేడింగ్, క్యూలైన్ల, ట్రాఫిక్, పార్కింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను, బీచ్ ను, భక్తుల రద్దీని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకొని విధులలో అప్రమత్తంగా ఉండాలని దేవాదాయ, అన్ని శాఖల సమన్వయంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఏర్పాట్లు చేయాలని, తోపులాట చోటు చేసుకోకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని,పార్కింగ్ కోసం భక్తులకు ఏర్పాటు చేసిన ప్రదేశంలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలని సూచించారు. అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రల సేకరణ, నేర నియంత్రణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలలో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ ఆరా తీశారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో దర్శనాలు చేసుకోవాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలని చిట్టేటి మధుసూదన రావు పిలుపునిచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా శనివారం విశ్రాంత ఉపాధ్యాయుదు చిట్టేటి గరటయ్య జ్ఞాపకార్థం మల్లయ్య స్వామి ఆలయంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టేటి మధుసూదరావుకు యువ న్యాయవాది, జాతీయ సేవా అవార్డు గ్రహీత రమణయ్య స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం మల్లయ్య స్వామి గుడికి వచ్చిన భక్తులకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా చిట్టేటి మధుసూదనరావు మాట్లాడుతూ తన తండ్రి గరటయ్యకు మొక్కల పెంపకం వాటీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అంటే ప్రాణం అన్నారు. ఆయన జ్ఞాపకార్థం గ్రామంలో మొక్కలు పంపిణీ చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. న్యాయవాది ఇర్ల వెంకట రమణయ్య మాట్లాడుతూ తనకు చిన్న నాడు అక్షరాభ్యాసం చేయించింది గరటయ్య మాస్టారు అని తన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గరటయ్య మాస్టారు తమకు విద్య తో పాటు పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం వంటి అంశాలపై కూడా బోధించే వారిని గుర్తు చేసుకున్నారు. గరటయ్య మాస్టారు ఆశయాలను కొనసాగిస్తామని వెంకటరమణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో గరటయ్య మాస్టారు సతీమణి రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిట్టేటి రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నదానం జరిగింది. దగదర్తి గ్రామం నుంచి భారీగా భక్తులు తరలి వచ్చారు.

ప్రజలకు జడ్పిటీసి మహాశివరాత్రి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని ప్రజలు నూతనోత్సాహంతో, సుఖసంతోషాలతో జీవించాలని జడ్పిటీసి ఇంటూరి భారతి హరిబాబు అన్నారు. మాట్లాడుతూ నిరాడంబరుడు, బోళా శంకరుడు, గరళకంఠురడు శివుడుకి మహాశివరాత్రి అత్యంత ప్రియతమైంది అని, మండలంలోని ప్రజలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భక్తిశ్రద్దలతో మహాశివరాత్రి ని జరుపుకొని పరమశివుని కటాక్షం పొందాలని, ఈ ఏడాది సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు.

కవులకు జాతీయ పురస్కారాల ప్రదానం

-మధ్యప్రదేశ్ వైద్య విద్య పునరావాస శాఖ మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భోపాల్ కేంద్రంగా నడుస్తున్న 57 ఏళ్ల వయసు కల అఖిలభారతీయ భాషా సాహిత్య సంస్థ ఫిబ్రవరి 17 వతేది వార్షిక జాతీయ సాహిత్య సదస్సు ఘనంగా నిర్వహించారు.2023 ఫిబ్రవరి 17వ తేది భోపాల్లోని లయన్స్ క్లబ్ భవనంలో జరిగిన వార్షిక సాహిత్య కార్యక్రమంలో మధ్య ప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య పునరావాస శాఖల మంత్రి విశ్వాస్ సారంగ్ ముఖ్య అతిథిగా హాజరై సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సంస్థ ప్రతి ఏటా కవులు, రచయితలకు జాతీయ పురస్కారాలు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. దేశ వ్యాపితంగా విశేష సాహిత్య కృషి చేసే రచయితలను వారి రచనల ప్రతిభ ప్రాతిపదికగా జాతీయ పురస్కారాలకు సంస్థ అధ్యక్షుడు దా వీరేంద్రసింగ్ ప్రధాన కార్యదర్శి కృతి చతుర్వేది ఎంపిక చేశారు.ఈ సంస్థ అంధ్రప్రదేశ్ నుండి ఇద్దరిని ఈ పురస్కారాలకు ఎంపిక చేయగా డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య హాజరై భారత్ భాషా భూషణ్ అందుకుని డాక్టర్ పెరుగు రామకృష్ణ రాలేకపోయినందున వారి సరస్వతీ సమ్మాన్ పురస్కారం కూడ అందు కున్నారు. తెలంగాణ నుండి 12 మంది హాజరై జాతీయ పురస్కారాలు పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు , అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగురామకృష్ణ రాష్ట్రంలో పలు కార్యక్రమాలు సంస్థ తరపున చేయనున్నామని వర్చువల్ ప్రసంగంలో తెలిపారు జాతీయ అవార్డ్ లకు ఎంపికయి అందుకున్న నెల్లూరు కవులకు పలువురు రచయితలు అభినందనలు తెలిపారు.

ఎంఎల్సి అభ్యర్థిని గెలిపించాలని బీజేపీ అభ్యర్థన

విశాలాంధ్ర-రాపూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి గా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి రాపూరు మండల మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిక్కమనెని వేంకటరత్నం ఆధ్వర్యం లో జిల్లా కార్యవర్గ, సభ్యులు సామర్ల జయసింహ, మండల రైతు మోర్చా అధ్యక్షులు ఆదిరెడ్డి, యువ మోర్చ్ అధ్యక్షులు ఏలి కింటి ప్రదీప్ రెడ్డి,నాయకులతో కలిసి సచి వాలయం కార్యాలయాల్లో వివిధ కార్యాలయ అధికారుల ను,పట్టభద్రులైన సిబ్బందితో గెలుపు కోసం ఓట్ల అభ్యర్థన కార్య క్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా దూడల పెంచల య్య మాట్లాడుతూ తూర్పు రాయల సీమ పట్టాభ ద్రుల శాసనమండ లి అభ్యర్థి ఉమ్మడి ప్రకాశం నెల్లూరు జిల్లా చిత్తూరు జిల్లా ల బిజెపి అభ్య ర్థి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ని మొదటీ ప్రాధాన్యత ఒకటికి ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.

సంగమేశ్వరుని దర్శించుకున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం బద్దివోలు క్రాస్ రోడ్ లో వెలసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం మనుబోలు మండలం బద్దివోలు క్రాస్ రోడ్డు సమీపంలో వున్న సంగమేశ్వర స్వామి సన్నిధి భక్తులతో పోటెత్తింది. శివరాత్రి పండుగను పునస్కరించుకొని మనుబోలుగ్రామానికి చెందిన పచ్చిపాల రామిరెడ్డి భార్గవి పచ్చిపాల అవినాష్ రెడ్డి సంధ్యా దంపతులుఅంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు. అర్చకులు పని స్వామి, సాయి స్వామి, స్వామివారిని అత్యంత కన్నుల పండుగ జరిపించడం జరిగినది. ఈ సందర్భంగా వేలాదిమంది మంది భక్తులు స్వామివారి కల్యాణం వీక్షించారు. అనంతరం సంగమేశ్వర స్వామి దేవాలయంలో అస్ట లింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మనుబోలు నుండే కాకుండా గూడూరు లోతట్టు గ్రామాల నుండి ఈ దేవాలయానికి శనివారం సుమారు ఐదువేల మంది భక్తులు విచ్చేశారు. శివనామస్మరణతో సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం మారు మోగింది. వేకువజామున నుండే భక్తులు సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకొని తమమొక్కులను తీర్చుకున్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భారీఅన్నదానం విచ్చేసిన భక్తులు పానీయాలు వసతులు కల్పించారు. ఇదిలా ఉండగా మహాశివరాత్రి సందర్భంగా మనుబోలు మండల వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణతో మారు మోగాయి ఈ కార్యక్రమంలో పచ్చిపాల చంద్రశేఖర్ రెడ్డి,కలికి రమేష్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి,ఏమోరి శ్రీనివాసులురెడ్డి, పచ్చిపాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, ఏలూరు బాస్కర్ రెడ్డి, కిరణ్, కోటేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, తదితర ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కావలి: మహా శివరాత్రి సందర్భంగా స్థానిక రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన పట్టణంలోని మూడు శైవ క్షేత్రాల వద్ద శనివారం భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న మాదిరిగా ఈ సారి కూడా ముసునూరు, కొత్త శివాలయం, రామిరెడ్డి తోటలోని మహా కాళేశ్వరం ఆలయం వద్ద రెడ్డి సంఘం ప్రతినిధులు ఈ పంపిణీ విజయవంతంగా నిర్వహించారని సంఘం అధ్యక్షుడు కృష్ణా రెడ్డి తెలిపారు. కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలలో కూడా ప్రసాదం, మజ్జిగ పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం పర్లపాడు గ్రామంలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి శనివారం విచ్చేయడంతో ప్రజలు .బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకుడు రవికుమార్ ఆధ్వర్యంలో మంత్రి కు బాణాసంచా, పూల మాలతో ఘన స్వాగతం పలికారు. ముందు ఆయన చెన్నకేశవ స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా? అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలా తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. పర్లపాడులో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేసి బిల్లులు లేకుండా చేశారని ఆ బిల్లులు కూడా వైసిపి ప్రభుత్వమే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో లాగా జన్మభూమి కమిటీ సభ్యులతో పాలన చేయకుండా వాలంటీర్ల ద్వారా నేరుగా గడపగడపకు సంక్షేమ పథకం అందిస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధి కుటుంబాల ఆలోచన విధానాల బట్టి గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి సంక్షేమ పథకాలు అందు తున్నాయా? లేదా తెలుసుకుంటున్నామన్నారు. అధికారుల అలసత్వం వల్ల ఎవరైనా అర్హత కలిగిన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందక పోతే వారికి అందేట్టు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మడమనూరు బీసీ కాలనీ ఎస్ టి కాలనీ లలో మంత్రి గడపగడపకు తిరిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి ,రామచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, నరేంద్ర, సుల్తాన్ బాషా, రఫీ, కాగితాలపూరు ఎంపీటీసీ గుమ్మా వెంకటసుబ్బయ్య యాదవ్ సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ ,ఆవుల తులసి భారీగా వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా కండలేరు గట్టున శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర- మనుబోలు: శివరాత్రిని పునస్కరించుకొని శనివారం కండలేరు గట్టున సంగమేశ్వర స్వామి సన్నిధి భక్తులతో పోటెత్తింది. శివరాత్రిని పండుగను పునస్కరిం చుకొని మనుబోలుకు చెందిన పచ్చిపాల రామిరెడ్డి భార్గవి పచ్చిపాల అవినాష్ రెడ్డి సంధ్యా దంపతులు శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు. అర్చకులు స్వామివారిని అత్యంత కన్నుల పండుగ జరిపించడం ఈ సందర్భంగా అనేకమంది భక్తులు స్వామివారి కల్యాణం వీక్షించి పార వశ్యులయ్యారు. అనంతరం సంగమేశ్వర స్వామి దేవాలయంలో అస్ట లింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మనుబోలు నుండే కాకుండా గూడూరు లోతట్టు గ్రామాల నుండి ఈ దేవాలయానికి శనివారం అనేకమంది భక్తులు ఇచ్చేశారు. శివనామస్మరణతో సంగమేశ్వర స్వామి సన్నిధి కండలేరు గట్టుమారు మోగింది. 2023 సంవత్సరాల క్రితం దశావతారాల్లో ఆరవ అవతారమైన పరుశరామ అవతారంలో పరుశురాముడు తన తల్లి హత్య పాతకం నుండి శాప విమోచన కోసం దేశంలో పలుచోట్ల శివలింగాలను ప్రతిష్టిస్తాడు. మనుబోలు కి దక్షిణంగా కండలేరు గట్టున మూడు నదులు కలిసే చోట పరశురాముడికి విమోచన కలిగిందని పురాణాలు పేర్కొంటున్నాయి.

మత్స్య కారులకు శివరాత్రి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- నెల్లూరు: మహా శివ రాత్రి పర్వదినాన్ని పునస్కరిం చుకొని తీర ప్రాంతం మత్స్య కారులకు, రాష్ట్ర ఆఫ్కాఫ్ చైర్మన్, కొండూరు అనిల్ బాబు, కోవూరు నియోజకవర్గం వైసిపి యువజన కమిటీ సభ్యులు, మత్స్య కారనేత, ఆవుల వాసు తీరంలో మత్స్య కారులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యం లో ఇదేరోజు శని త్రయో దశి, శుభ శనివారం, మహా శివరాత్రి మూడు ఒకే రోజు రావడం ఎంతో విశిష్ట మైన దినం అన్నారు. ప్రజలు అందరికి, మంచి జరగా లన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధికారులు, ప్రజలు, మహిళలు భక్తి శ్రద్దలతో మహా శివరాత్రిని జరుపు కొని పరమ శివుని కటాక్షం పొంది, సుఖసంతోషాల తో జీవించాలని మన:స్ఫూర్తిగా తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర -కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం ఉత్తర శివార్లలో ఉప్పుటేటి ఒడ్డున కొలువు తీరి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివ పార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అన్న దానం నిర్వహించారు.

నాలుగు సార్లు సుష్మితకు జాతీయ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మరొక్క సారి జాతీయస్థాయి 9వ పిఎస్యు అవార్డును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పేర్నాటి హేమ సుష్మిత కైవసం చేసుకున్నారు. న్యూఢిల్లీలోని హాలిడే ఇన్ కేంద్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్ పర్సనుగా వారు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మన రాష్ట్రానికి అతి తక్కువ కాలంలో నాలుగు సార్లు జాతీయ అవార్డు అందుకున్న ఏకైక రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్ పర్సనుగా పేర్నాటి హేమ సుష్మిత నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులతో పాటుగా కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని మంచి గిట్టుబాటు ధరలను అందజేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవ చేస్తున్న ముఖ్యమంత్రికి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. చైర్ పర్సన్ పేర్నాటి హేమ సుష్మిత మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి నేతృత్వంలో పని చేయడం చాలా గర్వంగా, సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి సారథ్యంలో విత్తనాభివృద్ధి సంస్థను సమర్థవంతంగా మరింత ముందుకు నడిపిస్తూ రైతులకు మరిన్ని సేవలు అందించే కృషి చేస్తానని తెలిపారు.

ప్రజలకు ఇంటూరి మహాశివరాత్రి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు: నిరాడంబరుడు, భోళాశంకరుడు, గరళకంఠుడు శివుడుకి మహాశివరాత్రి అత్యంత ప్రియతమైంది. భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రిని జరుపుకొని ఆ పరమశివుడి కటాక్షం పొందాలని టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్టీఆర్ శతజయంతి వేడుకను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక టౌన్ హాల్లో ఈనెల 19వ తేదీన నిర్వహించనున్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకను జయప్రదం చేయాలని నిర్వాహకులు,కళాకారులు బీరగుంట శ్రీనివాసులు, దగ్గుపాటి రాధాకృష్ణ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శత జయంతి వేడుక ఉదయం10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పలు సాంస్కృతిక పోటీలు, ప్రత్యేక కళా ప్రదర్శనలు ఈ వేడుక సందర్భంగా రాష్ట్రస్థాయిలో జరగ నున్నాయని తెలిపారు. శాస్త్రీయ నృత్యం, సినీ డాన్స్, పాటలు, ఫ్యాన్సీ డ్రెస్, యోగ పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో గెలు పొందిన కళాకార విజేతలకు ప్రశంసా పత్రాలు, గోల్డ్ మెడల్ ముఖ్య అతిథితులచే అందజే యనున్నట్లు తెలిపారు. సంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా స్వరలహరి ఆర్కెస్ట్రా నాగేంద్ర నేతృత్వంలో సంగీత విభావరి జరుగుతుందని తెలిపారు. వేడుకకు సంగీత అభిమానులు, కళా ప్రియులు, ఎన్టీఆర్ అభిమానులు, నగర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలు పు నిచ్చారు. సమావేశంలో ఏ.గోవిందరాజులు, ఎంసి. సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయండి..

- జలవనరుల శాఖ డిప్యూటీ ఎస్ఈకు వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నీటి నిర్వహణ కోసం ఖాళీగా ఉన్న సుమారు 1000 లస్కర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ జలవనరుల శాఖ డిప్యూటీ ఎస్ఈ శరత్ కుమార్ రెడ్డికు బిజెపి జనామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో లస్కర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఒక్క శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలోనే లస్కర్ ఉద్యోగాలు భర్తీ చేయబడి నీటి నిర్వహణ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సోమశిల జలాశయం, తెలుగు గంగా ప్రాజెక్టు, తదితర జల వనరుల శాఖ పరిధిలోని రిజర్వాయర్లకు కెనాల్సుకు లస్కర్లు లేకుండానే నీటి నిర్వహణ జరుగుతుందని తెలిపారు. నిర్వహణ కోసం లస్కర్లు లేనందున నీరు వృథా అవుతుందని ఆరోపించారు. సమస్యను సంబంధిత అధికారులు గుర్తించి లస్కర్ ఉద్యోగులను నియమించేలా తీసుకోవాలని కోరారు. ప్రతి ఏడాది నీటి నిర్వహణ కొరకు బడ్జెట్ కేటాయించడం తాత్కాలిక ఉద్యోగులను నిర్మించుకోవడం జరుగు తూనే ఉందని తెలిపారు. తాత్కాలిక ఉద్యోగులను కాకుండా ప్రభుత్వ ఉద్యోగులను నియమించి నీటి వృధాను అరికట్టాలని కోరారు. కాలువల మీద రిజర్వాయర్ల వద్ద లస్కర్లు లేకపోవడంతో ప్రాజెక్టులు నిరుపయోగంగా మారుతున్న విషయాన్ని కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు. రఘురామయ్య, దేగ మధు, పైడిమాని ఆదినారాయణ, దాంగేనాయుడు, వీరస్వామి పాల్గొన్నారు.

పాత సామానులు కొనుగోలు దుకాణంలో అగ్నిప్రమాదం

రూ.50 వేలు ఆస్తినష్టం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణం లోని పోలీస్ సర్కిల్ కార్యాలయనికి సమీపంలో హైవె రోడ్డు పై ఉన్న పాత ఇనుము, ప్లాస్టిక్, పాత సామానులు కొనుగోలు దుకాణం లో ఉదయం మంటలు రావడం తో సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. 50 వేలు రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని వెనువెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మంటలార్పిన ఫైర్ సిబ్బందికి దుకాణ యజమాని ప్రజలు అభినందనలు తెలిపారు.

పాదయాత్రలు, రోడ్ షోలు అడ్డుకోవడం దుర్మార్గం

టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు: ప్రతిపక్ష నేతల పర్యటనలకు వస్తున్న ప్రజాస్పందనను చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వణికి పోతున్నారని, అందుకే అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని కందుకూరు పట్టణ టిడిపి ఆధ్వర్యంలో, పట్టణంలోని 25 వ వార్డు కల్లూరి ప్రశాంతి నగర్, కోటయ్య నగర్ ప్రాంతాల్లో నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు పార్టీ ముఖ్య నేతలు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటనకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారని, వేలమంది పోలీసులను మోహరించి టిడిపి శ్రేణులను భయభ్రాంతులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సంయమనంతో వ్యవహరిం చారన్నారు. చంద్రబాబును ముందుకు కదలనివ్వకుండా పోలీసులు నేలపై కూర్చొని అడ్డుకోవడం దేశ చరిత్రలో ఎక్కడా చూడలేదన్నారు. దీంతో చంద్రబాబు నాయుడు నడుచుకుంటూ ముందుకు సాగారని, ప్రజలు భారీ స్థాయిలో తరలివచ్చి మద్దతు తెలిపారన్నారు. మరోవైపు లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రతిరోజు వైసీపీ నేతలు ప్లాన్ వేస్తున్నారని, అయినా పాదయాత్రకు జనం పోటెత్తుతున్నారన్నారు. ఈ రెండు కార్యక్రమాలను అడ్డుకోవడానికి జగన్ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. టిడిపి నేతల పర్యటనకు పోలీసులు సరిగా భద్రత కల్పించడం లేదని, పర్యటన అడ్డుకోవడానికి మాత్రం వందల మంది సిబ్బందిని పంపిస్తున్నారని మండిపడ్డారు. రౌడీ మూకల పాలనలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. కానీ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను హింసి స్తున్నారని, ప్రకృతి సంపదను దోచు కుంటూ వైసీపీ నేతలు వేలకోట్లు వెనకేసు కుంటున్నా రని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈసారి కందుకూరులో టిడిపి విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రెండుచోట్ల రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కాలనీలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే సిమెంట్ రోడ్లు, సైడ్ కాలంలో నిర్మించారని కాలనీవాసులు నాగేశ్వరరావు తో అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని వాపోయారు. పైగా నిత్యావసర వస్తువులు ధరలు, విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు, చెత్త పన్నులు విధించి ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, వార్డు నాయకులు ముప్పాళ్ళ శ్రీనివాసులు, చిట్టా బత్తిన మాలకొండయ్య, బత్తిన మాల్యాద్రి, కొమ్మి వెంకట ప్రవీణ్ కుమార్, సవలం కేశవులు, నవీన్ కుమార్, వెంకటేష్, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, చుండూరి శ్రీను, నియోజకవర్గ కమిటీ నాయకులు షేక్ మున్నా, పట్టణ నాయకులు వడ్డేళ్ల రవిచంద్ర, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, ముప్పవరపు వేణు, ఉన్నం కొండలరావు, గుమ్మా శివ, మణికే మాల్యాద్రి, లింగాబత్తిన మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి, దువ్వూరి రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వ్యాపార గదులు నిర్మాణం

విశాలాంధ్ర- కందుకూరు: పట్టణంలోని ప్రసిద్ధి చెందిన అంకమ్మ దేవాల యానికి శాశ్వత ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో ఆలయానికి రెండు వైపులా దాతల సహకారంతో వ్యాపార గదులు నిర్మించనున్నట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ ఆజాద్ తెలిపారు. అంకమ్మ దేవాలయం నిర్మాణ పనులను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో విశేష పూజలు నిర్వహిం చారు. ఆజాద్ దంపతులకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు నూతన వస్త్రాలు అందించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేతో కలిసి ఆలయ అభివృద్ధి పనుల, నూతన వ్యాపార గదులు నిర్మాణల పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాటాడుతూ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా, శోభాయ మానంగా నిర్మిసున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ అంకమ్మ తల్లి భక్తులు, దాతలు సహకారంతో దాదాపు 500 ఏళ్ల నాటి దేవాలయంనకు జీర్ణోద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. తాము ఊహించిన దానికంటే భక్తులు పెద్ద సంఖ్యలో కానుకల రూపంలో నగదు, బంగారం అందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఆలయంను ఆధ్యాత్మిక క్షేత్రంగాను, పర్యాటక క్షేత్రం గానూ రూపాం దించేందుకు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని వెల్లడించారు. దేవాలయంకు పడమర వైపు, దక్షిణ వైపు రెండు వైపులా దాదాపుగా 25 వ్యాపార గదులను నిర్మించేందుకు దాతలు ముందుకు వస్తున్నారని చెప్పారు. ఒక్కొక్క వ్యాపార గది నిర్మాణా నికి దాదాపుగా 5 లక్షలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. వ్యాపార గదులు నిర్మించిన అనం తరం బహిరంగ వేలం పాట నిర్వహించి వ్యాపార గదులను వ్యాపారస్తులకు అందిస్తామని వివరించారు.

త్వరలో నిర్మాణ కమిటీ సభ్యులతో సమావేశం

అంకమ్మ తల్లి అమ్మవారి ఆచారస్తులు, వంశీకులు , ఆలయ పున:నిర్మాణ నిర్మాణ కమిటీ సభ్యులతో ఆలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటివరకు అమ్మవారికి భక్తులు కానుకల రూపేనా, ప్రభుత్వం సిజీయఫ్ తరఫున దాదాపుగా రూ3.95కోట్లు వచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కృష్ణవేణి మాలకొండ దేవాలయం ఈవో కెబి శ్రీనివాసరావు, ఆలయ పున: నిర్మాణ కమిటీ సభ్యులు దివి లింగయ్య నాయుడు, తల్లపనేని వెంకటేశ్వర్లు, సూరం వేణుగోపాల్ రెడ్డి ,వెంకటేశ్వర్లు కొడాలి కోటేశ్వరరావు, మంచిరాజు మురళీమోహన్, కే మాలకొండయ్య, ఎనిమి రెడ్డి వెంకటరెడ్డి ,గాండ్ల శ్రీనివాసులు, ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, ఇంటూరి హరిబాబు, తొట్టెంపూడి శ్రీనివాసులు పాల్గొన్నారు.